www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 3 మే 2025

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

350 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంక గ్రామ పంచాయతీ వద్ద ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి చే శుక్రవారం గ్రామ సర్పంచి పెనుమాల సునీత ఆధ్వర్యంలో 350 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్యాంపు లో 350 మంది కి పరీక్షలు జరపగా 20 మందిని ఆపరేషన్ నిమిత్తం వాహనంలో తరలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ప్రతినిధులు జి.నగేష్, ఎం.వెంకటేష్, ఎస్.విజయ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు ఆహ్వానం

- పర్యాటకాభివృద్ధిపై వివిధ కంపెనీల ప్రతినిధులతో కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సమావేశం
- జిల్లాలో టూరిజంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్



వివిధ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో సుమారు 93 కిలోమీటర్ల పొడవునా సముద్ర తీరం, సుప్రసిద్ధ దేవాలయాలు ఉన్నాయని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. దేవాలయ, బీచ్ పర్యాటక రంగ అభివృద్ధి చేసి నిర్మాణం కోసం వివిధ రిసార్ట్, హోటల్ రెస్టారెంట్ పెట్టుబడి దారుల ప్రతినిధులను ఆహ్వా నిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు కాకినాడకు చెందిన అగామి ఫుడ్స్ హైదరాబాద్ కు చెందినవి హోటల్స్ రిసార్ట్, హైదరాబాదుకు చెందిన ఎల్ఆర్బిఐ గ్రూప్ పెట్టుబడిదారుల ప్రతి నిధులను ఆహ్వానించి జిల్లాలో ఉన్న టూరిజం అవకాశాల్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా టూరిజం అధికారి వెంకట చలం అవగాహనను పెంపొం దించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటకాన్ని అభివృద్ధికి ఏజెన్సీలు ముందుకు వస్తే అన్ని విధాలా సహకరించి ప్రణాళిక యుతంగా ఆలయ, బీచ్ సర్క్యూట్ పర్యాటకాన్ని ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. ప్రతిపాదిత సర్క్యూట్లో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాల గురించి ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో స్వదేశీ దర్శన్ స్కీములో వైనతేయ నదికి దగ్గరగా సాసర్లపూడి, ఆదుర్రు (బౌద్ధ స్థూపం) సముద్ర ముఖ ద్వారం వద్ద అన్ని విధాలుగా అభివృద్ధికి రిసార్ట్, రెస్టారెంట్లు, బోటింగ్ వంటి అవకాశాలు బ్యాక్ వాటర్ తో ఉన్నాయని తెలిపారు. ఎస్.యానాం బీచ్ సముద్ర తీరం రిసార్ట్, వాటర్ స్పోర్ట్స్ వంటి అవకాశాల విస్తరణకు మూడు ఎకరాలు విస్తీర్ణంలో భూములు ఉన్నాయన్నారు. ఆదివిదిలో కోటిపల్లి గోదావరి తీరంలో ఇప్పటికే నిర్మించిన రిసార్ట్ ఉన్నాయని వాటిని పూర్తిగా వినియోగంలో తెచ్చేందుకు అవకాశాలు అపారంగా ఉన్నాయన్నారు. ఆ దిశగా ప్రతినిధులు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి అభివృద్ధికి దోహదం చేయాలని సూచించారు. అదే విధంగా ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయం, కోటిపల్లి సోమేశ్వర స్వామి ఆలయం, అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి, ర్యాలీ జగన్మోహన్ స్వామి, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వంటి మేజర్ దేవాలయాలు 20, 17 బీచ్ లను సందర్శించేలా ఆలయ, బీచ్ సర్క్యూట్ టూర్ లను అభ్యున్నతం చేసే అవకాశాలు జిల్లాలో ఉన్నాయన్నారు. ఇప్పటికే జిల్లాలో దిండి రిసార్ట్ దిగ్విజయంగా నడుస్తోందన్నారు. ఆత్రే యపురం మండలం పేరవరం గ్రామంలో పిచ్చుకలంక ద్వీపం, చింతలమోరి బీచ్ లొల్ల లాకులు వంటి ప్రక్రియ రమణీయత ఆహ్లాదకరంగా ఉండే సందర్శించాల్సిన అరుదైన ప్రాంతాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నాయన్నారు. తీర ప్రాంతం వెంబడి టీవీ సీరియల్స్ సినీ పరిశ్రమ చిత్రీకరణ జరుగుతుందని వారికి ట్రెడిషనల్గా రిసార్ట్స్, హోటల్స్, స్టే హోమ్స్ నిర్మిస్తే మరింత అభివృద్ధి చెం దేందుకు అవకాశాలు వస్తాయన్నా రు. ఈ ప్రాంతాలన్నీ పర్యావరణ హితంగా కోస్టల్ రీజియన్ జోన్ పరిధికి లోబడి ఉన్నా యని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలు సాధా రణంగా ఆతిథ్యంతో ఈ సర్క్యూట్లలో పర్యాటకులకు పర్యాటక స్థలాల గురించి ఆ ప్రాంతం యొక్క సంస్కృతి గురించి మరింత సమాచారం అందించడానికి సహాయపడతాయన్నారు. ఈ సర్క్యూట్లు గ్రామీణ ప్రాంతాల సంస్కృతిని, వివిధ ఆకర్షణలను ఒకే ప్రయాణంలో చూడటానికి సహాయపడ తుంటాయన్నారు. ప్రభుత్వం తరఫున ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పిస్తామన్నారు. టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్నెస్, హెరిటేజ్, రిలీ జియస్, స్పేస్ పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబ డిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీ లతో ప్రోత్సహిస్తామన్నారు. ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసాని చ్చారు. పర్యాటక రంగంలో విస్తృతమైన అవకాశాలు, వనరులు ఉన్నాయని, వివిధ రకా లుగా పెట్టుబడులు పెట్టేందుకు, ఔత్సాహికులైన ప్రతినిధులు ఆహ్వానిస్తున్నామన్నారు. పర్యాటకులను ఆకర్షించే లా సహజ, సాంస్కృతిక వారసత్వాన్ని అందిస్తూ ప్రతి రమణీయంగా ఆహ్లా దంగా ఎక్కువ రోజులు గడిపేలా మెరుగైన సేవలు, మౌలిక వసతులు పెట్టుబడి వేసేందుకు నూతనంగా ఏర్పడిన కోనసీమ జిల్లాలో కృషి జరగాల్సి ఉందన్నారు. పెట్టుబడి దారులు ముగ్గురు ప్రతినిధులు సమావేశం అనంతరం బీచ్, ఆల యాల సందర్శనకు పర్యాటక రంగ అధికారులతో కలిసి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక ప్రాంతీయ సంచాలకులు సిహెచ్.పవన్ కుమార్ అగామి ఫుడ్ కంపెనీ ప్రతినిధి ఎస్.మూర్తి చిత్తూరి, ఆర్వి గ్రూపు ప్రతినిధి సతీష్ వెంకటరమణ, వి రిసార్ట్స్ హోటల్స్ ఎండి సంపత్, జనరల్ మేనేజర్ చంద్ర ప్రకాష్, మధు తదితరులు పాల్గొన్నారు.

6న రాజోలులో మెగా జాబ్ మేళా

వికాస సంస్థ జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఎ1 సేవా సమితి రాజోలు సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6న మంగళవారం ఉదయం 9 గంటల నుంచి రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు జాబ్ మేళా కు సంబంధించిన కరపత్రాలను ఆయన స్థానిక కలెక్టరేట్లో శుక్ర వారం ఆవిష్కరించారు. సుమారు 37 కంపెనీలు పాల్గొని 1,547 ఖాళీలను భర్తీ చేయనుందని ముఖ్య ఇంటర్వ్యూ లు నిర్వహించి ఉద్యోగాల నిర్వాహకులకై అభ్యర్థులను ఎంపిక చేస్తారని ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత ఈ గొప్ప అవకాశాన్ని కంపెనీలు కల్పించడం నిరుద్యోగ యువతి, యువకులు అద్భుతంగా భావించాల న్నారు. ఈ కార్యక్రమం లో వికాస జిల్లా మేనేజర్ గోళ్ల రమేష్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ డెస్కు, ఇంటర్వ్యూ గదులు, కంపెనీ బూత్లు, వెయిటింగ్ ఏరియాలు ఏర్పాటు చేశామన్నారు. అన్ని ఏర్పాట్లు ఎ 1 సేవా సమితి అధ్యక్షులు చెల్లు బోయిన శ్రీనివాస్ సహకారంతో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతు న్నాయని, రాజోలు ఎంఎల్ఏ పర్యవేక్షణలో జరుగుతున్నాయని రాజోలు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతి, యువకులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలన్నారు. పదవతరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన వారు 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డి.హరి శేషు, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

సమ్మెకు సిద్ధమైన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన డ్రైవర్లు



కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నా, పాల్గొన్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి - అమలాపురం

తమ సమస్యలు పరిష్కరించాలని తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన డ్రైవర్లు రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ లో కెప్టెన్లు (డ్రైవర్లు) అరబిందో సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు సేవలు అందిస్తున్నారు. అరబిందో సంస్థ యాజమాన్యం గత ఏడు సంవత్సరాల నుండి వీరికి రూ.8800 వేతనాన్ని మాత్రమే యాజమాన్యం చెల్లిస్తోంది. యాజమాన్యం కట్టవలసిన పిఎఫ్ వాటాను ఉద్యోగుల నుంచే మినహాయిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తోంది. వారానికి ఒకరోజు వేతనంతో కూడిన సెలవు, పండగ సెలవులు అమలు చేయడం లేదు. సంవత్సరానికి ఒకసారి ఇంక్రిమెంట్లు వేయరు. రెండు వైపులా పిఎఫ్ కటింగ్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యలు పట్టించుకోవడం లేదు. అనేకసార్లు నిరసనలు ధర్నాల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దష్టికి సమస్య తీసుకెళ్లినప్పటికీ స్పందించడం లేదు. దీంతో శుక్రవారం మరోసారి జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేసి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన డ్రైవర్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి డిఆర్ఒకు వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ కెప్టెన్, డ్రైవర్లు అందరూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని అన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకుని కనీస వేతనం అమలు చేసి, వీరందరికీ ఉద్యోగ భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం మరమ్మత్తులు, డ్రైవర్లు అందరికీ ప్రమాద ఆరోగ్య బీమా వర్తింప చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మే 20వ తేదీ లోపు ఈ సమస్యల పరిష్కరించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన డ్రైవర్ల అందరూ సమ్మెకు వెళ్లే పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు పాల్గొన్నారు.

హైవేపై ధాన్యం లోడు ట్రాక్టర్ బోల్తా



హైవేపై పడిపోయిన ట్రాక్టర్‌లోని ధాన్యం బస్తాలు

ప్రజాశక్తి - ఆలమూరు

జాతీయ రహదారిపై జొన్నాడ సెంటర్ సర్వీస్ రోడ్లో శుక్రవారం ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికులు, డ్రైవర్ తెలిపిన వివరాలు ప్రకారం .. కొత్తపేటకి చెందిన వ్యవసాయ రైతు ట్రాక్టర్ డ్రైవర్గా కూడా పనిచేస్తుంటాడు. గ్రామంలోని తన ట్రాక్టర్లో ధాన్యం లోడుతో రాయవరం రైస్ మిల్లుకు వెళుతున్నాడు. కాగా జొన్నాడ ఫ్లైఓవర్ సమీపంలోకి రాగానే సర్వీస్ రోడ్లుకు ఫ్లయ్ఓవర్ సిబ్బంది సరైన రీతిలో మరమ్మతులు చేయకపోవడంతో ట్రాక్టర్ రాబార్ పైకి లేవడంతో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో ధాన్యం బస్తాలు మొత్తం రహదారిపై పడడంతో కొద్దిసేపు ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది. హైవే సిబ్బంది సహకారంతో ట్రాఫిక్ ను నియంత్రించి, సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.



సలాది విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంఎల్ఎ

స్వామినాయుడు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు, కాపు ఉద్యమనేత సలాది స్వామి నాయుడు (అబ్బాయి కాపు) సేవలు చిరస్మరణీయమని ఎంలేఎ బండారు సత్యానందరావు అన్నారు. అబ్బాయి కాపు వర్ధంతిని మండలంలో పలుచోట్ల శుక్రవారం నిర్వహించారు. కొత్తపేట బస్టాండ్ సెంటర్ లోని సలాది స్వామి నాయుడు(అబ్బాయి కాపు) విగ్రహానికి ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ సత్యానందరావు మాట్లాడుతూ అబ్బాయి కాపు రాజకీయంలో ముందు ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానంటూ ముందుకు వచ్చే వ్యక్తుల్లో ఒకరని అన్నారు. కాపు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించారని ఈ సందర్భంగా ఎంఎల్ఎ సత్యానందరావు గుర్తు చేశారు .ఈ కార్య క్రమంలో ఆకుల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్, సలాది రామకృష్ణ, పాలూరి సత్యానందం, బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధరణాల రామకృష్ణ, వాసంశెట్టి సత్య నారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ హెచ్‌పిల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు డిమాండ్



సమ్మెకు మద్దతు తెలుపుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

నేషనల్ హెల్త్ మిషన్‌లో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న సిహెచ్‌సిలోని ఎంఎల్‌హెచ్‌పిల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గా ప్రసాద్ అన్నారు. ఎంఎల్‌హెచ్‌పిలు కలెక్టరేట్ వద్ద నిర్వహి స్తున్న సమ్మె శిబిరానికి విచ్చేసి సమ్మెకు సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. దుర్గా ప్రసాద్, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు నాగేంద్ర దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు తమ మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి సంఘాల ప్రతినిధులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎంలోని క్యాడర్లకు ఎంటిఎస్ అమలు చెయ్యకుండా వివక్ష చూపుతున్నదని, 2022 వరకు రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని కాంట్రాక్ట్ ఉద్యోగులతో సమానంగా ఎన్‌హెచ్‌ఎంలోని అన్ని క్యాడర్లకు ఎంటిఎస్ ఇచ్చేవారని, గత 15 ఏళ్లగా అమలైన ఈ విధానానికి గత ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. దీని వలన ఎన్‌హెచ్‌ఎంలోని అన్ని క్యాడర్ల ఉద్యోగులు తీవ్ర అసంతప్తితో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం హ్యూమన్ రిసోర్స్ పాలసీ అమలు చెయ్యాలని, ఎంఎల్‌హెచ్‌పిలు వేతన పెంపు, హెచ్‌ఆర్ పాలసీ, ఇన్సెంటీవ్ బకాయిల చెల్లింపు తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలనే వారి సమ్మె అనివార్యమైంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎంఎల్‌హెచ్‌పి ల సంఘాల ప్రతినిధులందరితో చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డిఎస్‌సి అభ్యర్థులకు అవగాహనా సదస్సు



మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి లక్ష్మణరావు



సదస్సు హాజరైన డిఎస్‌సి అభ్యర్థులు

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నందు మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో శుక్రవారం డిఎస్‌సిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు హాజరైన అభ్యర్థులకు జనరల్ నాలెడ్జ్ సమకాలీన అంశాల పైన, సబ్జెక్టు ఆధారిత అంశాలపైన, సైకాలజీలో ఏ విధంగా ప్రశ్నలు అడుగుతారో తెలియజేశారు. అనంతరం సైకాలజీ మెటీరియల్ ఆవిష్కరించి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సదస్సుకు సుమారు 500 పైగా అభ్యర్థులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. సురేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.టి.వి.ఎస్.సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.జ్యోతి బసు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గౌరవ అధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావు, జిల్లా ఆఫీస్ బ్యారర్స్ బి.చంద్రకళ, టి.దుర్గాప్రసాద్, వి.రత్నం, అడబాల కాశి, బేతినిడి శీను, బియన్.వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు,మండల నాయకులు, యుటిఎఫ్ కార్యకర్తలు, అధిక సంఖ్యలో డిఎస్‌సి అభ్యర్థులు హాజరయ్యారు.



అగ్ని ప్రమాద బాధితులకు సాయం అందజేత

బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయమని మండల అభివద్ధి అధికారి టిఎస్.వెంకటా చార్య అన్నారు. మండలంలోని తానేలంక పంచాయతీ పరిధిలోని బులుసులంక గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంఎవించి వ్యవసాయ కూలీ చిన్నం ప్రసాద్‌కు చెందిన తాటాకిల్లుదగ్ధమైంది. భాధిత కుటుంబానికి శుక్రవారం పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అధ్యక్షుడు కన్నిడి వెంకటేశ్వర రావు సమాకూర్చిన రూ.5 వేల చెక్కు, నిత్యావసర వస్తువులు, వంట సామగ్రిని ఎంపిడిఒ వెంకటాచార్య, ఆల్ ఇండియా ఒఎన్ జిసి ఎస్‌సి/ఎస్‌టి కార్యదర్శి రవీంద్ర మునావత్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటా చార్య మాట్లాడుతూ పీపుల్ సర్వీస్ సంస్థ సేవా కార్యక్రమాల ద్వారా విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవడం అభినందనీయమన్నారు .సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంస్థ సభ్యులు వ్యక్తిగత విరాళాలతో నగదు, నితావసర సరుకులను సమాకూర్చి పంపిణీ చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నక్కా శివకుమార్, చిన్నం రాంబాబు లతో పాటు సంస్థ సభ్యులు సిహెచ్.శ్రీనివాసరావు , జివి.సత్యనారాయణ, కెబివి.కిషోర్, సిహెచ్.వెంకట సుధీర్ ,రాంజీ,అరుణ్ కుమార్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో ఉపాధి హామీ పనుల తనిఖీ

ప్రజాశక్తి - రావులపాలెం

మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎపిడి జి మల్లికార్జున రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల పరిధి పొడగట్లపల్లి లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఎపిఒ గవర కవితతో కలిసి ఎపిడి తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకొని ప్రతీ ఒక్కరూ రెండు రకాలు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఉపాధి కూలీలకు 100రోజుల మస్తర్లు ఉండేలా ఫీల్డ్ అస్టెంట్ పనులు గుర్తించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .వేతనానికి తగిన పనిని కచ్చితమైన కొలతలతో నిర్వహించాలని మేట్లను పలు విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రామలింగేశ్వరరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ విజయకుమార్ పాల్గొన్నారు.

5 నుంచి కరాటే శిక్షణ

ప్రజాశక్తి - ఆలమూరు


వేసవికాలంలో జిల్లా క్రీడా అధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి జూన్ 8 వరకూ మండలం లోని కొత్తూరు సెంటర్లో రైస్ మిల్లు వద్ద సీనియర్ కోచులతో కరాటే, టైక్వాండో, జూడో, ఆర్చరీ వంటి క్రీడల ఉచిత శిక్షణా తరగతులు ఉదయం, సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహించ నున్నట్లు గ్రాండ్ మాస్టర్ టి.అబ్బులు తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొనే క్రీడా కారులు 6 నుంచి 18 ఏళ్ల వయసు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన వారు మూడు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ లతో కోచులను సంప్రదిం చాల న్నారు. ఈనెల 5 వరకు ఉచిత ప్రవేశ దరఖాస్తులు స్వీకరిస్తామ న్నారు. పాల్గొన్న వారికి ప్రభుత్వం గుర్తింపు పొందిన సర్టిఫికెట్, మెడల్ అందజేస్తారన్నారు.

ఆక్రమణ ఫిర్యాదుపై అధికారుల సర్వే

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వెదురుమూడి గ్రామంలో ఆక్రమణ ఫిర్యాదు పై అధికారులు శుక్రవారం సర్వే నిర్వహించారు. వెదురుమూడి గ్రామంలోని మసీదు స్థలంలో ఉప్పర్ల శేఖర్ అక్రమంగా గోడ నిర్మాణం చేశారంటూ దానిని తొలగించాలని షేక్ హైదర్ గత నెల 21న పిజి ఆర్ఎస్‌లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ పి.చిన్నారావు, ఇఒపిఆర్‌డి డి.మోహన్, గ్రామ కార్యదర్శి శారద, సర్వేయర్లు, మసీదు స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. వారి ఇరువురి దస్తావేజులను పరిశీలించి సర్వే జరిపారు. దీనిపై తహశీల్దార్ చిన్నారావు మాట్లాడుతూ కలెక్టర్ కు అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. ఇరువురి డాక్యుమెంట్లు పరిశీలించి వాటి ఆధారంగా సర్వే నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



పలుచోట్ల కిశోర వికాసంపై శిక్షణ



మామిడికుదురు: పెదపట్నం లంకలో బాలికలకు శిక్షణ

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల కిశోర వికాసం-2పై శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈసందర్భంగా కిశోర బాలికలకు పలు అంశాలపై అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు.

మామిడికుదురు: పెదపట్నం లంక 1.సచివాలయంలో కిశోర వికాసం వేసవి శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటిసి కొమ్ముల జంగమయ్య . బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం. బాలల హక్కులు, రక్షణ పిఒసిఎస్ఒచట్టం గురించి అవగాహన. ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు. కౌమార బాలికల నాయకత్వం, సాధికారత పలు అంశాలపై 1-18 ఏళ్ల కిశోర బాలికలకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమము లో ఏఎన్ఎం,ఏ డబ్ల్యు డబ్ల్యు, అంగన్ వాడీలు, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** ఐసిడిఎస్ ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న కిశోర బాలికా వికాసం-2 వేసవి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇంచార్జ్ డిఎల్‌పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు, సూపర్వైజర్ నాగలక్ష్మి అన్నారు. ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధి 18 గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం వద్ద కిశోర వికాసం వేసవి శిక్షణా తరగతులను ప్రారంభించి, గ్రామ కమిటీల సమావేశం ఆయా సర్పంచ్ల అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా పెదపల్లలో ముఖ్య అతిథిగా ఎంపిడిఒ రాజు హాజరై మాట్లాడారు. అలాగే కూటమి నాయకులు ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. నేటి నుండి జూన్ 10 వరకు మండలంలో ఆయా సచివాలయాల పరిధిలో ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. 15 నుంచి 18 ఏళ్ల లోపు కిశోర బాలికలను గుర్తించి ఐదు నుండి 20 మంది పిల్లల వరకు ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి వాళ్లకు ప్రతి మంగళ, శుక్ర వారాలలో సమావేశం ఏర్పాటు చేసి మహిళా అక్రమ రవాణా, ఆరోగ్య సమస్యలు నివారణ, బాల్య వివాహాలు వల్ల నష్టాలు, రక్తహీనతకు తీసుకోవలసిన జాగ్రత్తలు, నెలసరి సమయంలో పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, తీసుకోవలసిన పోషకాహారం తదితర విషయాలపై గ్రామంలో ఉన్న మహిళా పోలీస్, ఎఎన్ఎంలు, ఆశాలు, అంగనవాడీలు, విఒఎల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, విఒఎలు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రావులపాలెం:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వులు మేరకు మహిళా అభివద్ధి,శిశు సంక్షేమ శాఖ వివిధ శాఖల సమన్వయంతో మండలంలో కిశోర వికాసం-2 కార్యక్రమాలు ఘనంగా ప్రారంభించారు. మండల కేంద్రం స్థానిక లూథరన్ చర్చ్ లో ఐసిడిఎస్ కొత్తపేట సిడిపిఒ ఎ.గజలక్ష్మి ఆదేశాలు మేరకు కిశోర వికాసం-2 ,వేసవి సెలవులు కార్యక్రమం సూపర్‌వైజర్లు హీమశ్రీ, నాగసత్యవేణి, ఫాతిమా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా బేటి బచావో-బేటి పడావో,కౌమార బాలికల సాధికారత వైపు పయనం,గ్రామ స్థాయి వేసవి శిభిరాలు ఈ నెల 2 నుండి జూన్ 10 వ తేదీ వరకు నిర్వహిస్తారన్నారు. కౌమార బాలికల సత్ సంబంధాలు, సమస్యలు, పరిపూర్ణ ఆరోగ్యం, పోషణ అవసరాలు, పిల్లల సంరక్షణ, మానవ అక్రమ రవాణా, పొక్సో చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, ఆత్మ రక్షణ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఎప్పుడు ఎలాంటి అవసరం ఏర్పడిన వెంటనే మీనేస్తం 112,181,1098 హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలన్నారు. వివిధ విభాగాల్లో శిక్షణా తరగతులు మహిళా పోలీసు, ఎంపి హెచ్ డబ్ల్యూ ఎఎన్ఎం, ఎడబ్ల్యూడబ్ల్యూ, విఒ, విఒఎ, ఎంఎస్‌కె ఫెసిలేటర్స్ గా పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



రావులపాలెంలో శిక్షణ ఇస్తున్న సూపర్ వైజర్

నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఆలమూరు

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని పెదపళ్ల గ్రామానికి చెందిన గారపాటి శ్రీనివాసరావు నియమితులయ్యారు. గారపాటిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఢిల్లీ నుంచి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. అలాగే ఇటీవల కాలంలో శ్రీనివాస్ చేపడుతున్న పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ గుర్తించింది. దీంతో ఎపి లేబర్ అండ్ చైల్డ్ రైట్స్ విభాగంలో ఉపాధ్యక్షులుగా తనను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసిందని శ్రీనివాస్ విలేకరులకు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ను పలువురు ప్రముఖులు అభినందించారు.

మూడు నెలలుగా కందిపప్పు కట్

బియ్యం, పంచదారకే పరిమితమైన చౌక ధరల దుకాణాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా సామాన్యులకు అందించే నిత్యావసర సరుకులు అంతంత మాత్రమే అందుతున్నాయి. బయట మార్కెట్లో అధిక ధరలకు నిత్యవసర సరుకులు కొనుగోలు చేయలేని సామాన్యులకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి తద్వారా బియ్యం, పప్పులు, నూనె, ఇతర నిత్యావసర వస్తువులను ప్రభుత్వం తక్కువ ధరకు సరఫరా చేసేది. రాను రాను చౌక ధరల దుకాణాలను నిర్వీర్యం చేశారు. జనవరి ముందు వరకు కందిపప్పు, బియ్యం, అరకేజీ పంచదార చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా అయ్యేవి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సుమారు 12 రకాలు సరుకులు నిత్యావసర వస్తువులు చౌక ధరలు దుకాణాల ద్వారా పంపిణీ చేసింది. ప్రస్తుతం ఇస్తున్న మూడు సరుకుల లోను మూడు నెలలుగా కందిపప్పును కట్ చేశారు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధర రూ.150 పలుకుతోంది. దీన్ని చౌక ధరల దుకాణాలు ద్వారా రూ.67 కు అందించేవారు. ప్రస్తుతం కందిపప్పు అందకపోవడంతో సామాన్యులు బయట పెరిగిన ధరతో కందిపప్పు కొనేందుకు భయపడుతున్నారు. రామచంద్రపురం మండలంలో 57 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అదేవిధంగా కె.గంగవరం మండలంలో 45 రేషన్ దుకాణాలు ఉన్నాయి. సుమారు 20 వేల వరకు తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరందరికీ గత మూడు నెలలుగా కేవలం బియ్యం, అర కేజీ పంచదార మాత్రమే రేషన్ దుకాణాల ద్వారా సరఫరా అవుతున్నాయి. దీనిపై ప్రభుత్వం ఆలోచించి నిరుపేదలకు అవసరమైన నిత్యావసర వస్తువులు పప్పులు, వంట నూనెలు, చిరుధాన్యాలు, ఇతర వస్తువులను తక్కువ ధరలకు పేదలకు అందించాలని గత మూడు నెలలుగా నిలిపివేసిన కందిపప్పు తిరిగి పునరుద్ధరించాలని రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వమే కందిపప్పు విడుదల చేయాల్సి ఉంది : తహశీల్దార్

రామచంద్రపురం నియోజకవర్గంలో మూడు నెలలుగా రేషన్ దుకాణాలకు కందిపప్పు సరఫరా నిలిచిపోయిందని రామచంద్రపురం, కె.గంగవరం మండలం తహశీల్దార్ బండి మృత్యుంజయరావును ప్రజాశక్తి వివరణ కోరగా.. ప్రభుత్వం నుంచే సరుకు విడుదల కావాల్సి ఉందని ఆయన తెలిపారు. విషయాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారులు దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ప్రస్తుతం అంతా ఆన్లైన్లోనే సరుకులు సరఫరా అవుతున్నాయని, స్టాక్ వచ్చిన వెంటనే చౌక ధరల దుకాణాలకు పంపించడం జరుగుతుందని ప్రస్తుతం గొడౌన్ లలో స్టాక్ లేదని వివరించారు.


బియ్యం పంపిణీ చేస్తున్న మొబైల్ రేషన్ షాప్

నేరాలు ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని నార్కెడిమిల్లి పాలెం గ్రామం శివారున శుక్రవారం పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచార మేరకు ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.22,500 నగదును స్వాధీనపరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తుని

తుని-గుల్లిపాడు రైల్వేస్టేషన్ల మధ్య పిఎల్.లక్ష్మీపురం రైల్వే ట్రాక్ వద్ద శుక్రవారం రైలు బండి నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినటుట్ల తుని రైల్వే ఎస్ఐ జి.శ్రీనివాస్ తెలిపారు. రాజమండ్రి నుంచి విశాఖపట్నం వెళుతున్న రైలు నుంచి 35 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి జారిపడి మరణించాడని తెలిపారు. మృతుని వివరాలు తెలియవలసిందని ఉందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి- తాళ్లరేవు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. గాడిమొగ రహదారిలో తిమ్మరాజుపురం జంక్షన్ వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద బైకు పైనుంచి పడి గాయాలైన వైదాడి వీర్రాజు (59) కాకినాడలో జిజిహెచ్లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మరణించాడు. ఈ సెంటర్లో ఉన్న స్పీడ్ బ్రేకర్ వల్ల ఇటీవల పలు ప్రమాదాలు జరుగు తున్నాయి. స్పీడ్ బ్రేకర్పై జీబ్రా లైన్స్ లేకపోవడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా స్పీడ్ బ్రేకర్పై తెలుపు రంగు జీబ్రా లైన్స్ వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పిఎం సభకు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఉద్యోగి దుర్మరణం

ప్రజాశక్తి - ఉంగుటూరు

అమరాతి రాజధాని పున:నిర్మాణ సభకు వెళ్లి తిరిగి వస్తుండగా ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కైకరం వద్ద చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో డ్వాక్రా హెచ్ఆర్ సీసీ దేవళ్లతిమ్మల నాగరాజు (48) దుర్మరణం చెందారు. బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలంలో డిఆర్డిఎలో హెచ్ఆర్ సీసీగా నాగరాజు ఉద్యోగ విధులు నిర్వహిస్తున్నారు. కడప జిల్లాకు చెందిన నాగరాజు ఉద్యోగ రీత్యా మలికిపురంలో భార్య పిల్లలతో ఉంటున్నారు. ఈ క్రమంలో అమరావతిలో మోడీ సభకు జనాలను బస్సుల్లో తరలించేందుకు నాగరాజుకు డ్యూటీ వేశారు. ఈ నేపథ్యంలో 35 మందితో బస్సు శుక్రవారం ఉదయం అమరావతి వెళ్లింది. అయితే ట్రాఫిక్ కారణంగా బస్సును పోలీసులు సభవేదిక సమీపంలోకి రానీయకపోవడంతో బస్సు తిరిగి మలికిపురం బయలు దేరింది. ఈ క్రమంలో ఉంగుటూరు మండలం కైకరం వద్ద టీ కోసం బస్సు ఆగింది. మూత్ర విసర్జన కోసం నాగరాజు రోడ్డు దాటుతుండగా తాడేపల్లిగూడెం నుంచి ఏలూరు వైపు వెళ్తున్న కోళ్ల లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలై అపస్మాక స్థితిలోకి వెళ్లిన నాగరాజును హైవే అంబులెన్సులో ఆశ్రం ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే నాగరాజు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చేబ్రోలు ఎస్ఐ సూర్య భగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నాగరాజుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతికి ఉంగుటూరు వెలుగు ఎపిఎం ప్రభావతి సంతాపం వ్యక్తం చేశారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - పెద్దాపురం

తూర్పు పాకల గ్రామానికి చెందిన వివాహిత అబ్బిరెడ్డి హర్షిత (21) శుక్రవారం ఉరేసుకుని మరణించిందని పోలీసులు తెలిపారు. సిఐ కృష్ణ భగవాన్, ఎస్ఐ వి.మౌనిక సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తామరాడకు చెందిన హర్షిత కుటుంబ సభ్యులు తమ కుమార్తెను అత్తింటి వారే హింసించి చంపేశారని ఆరోపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మౌనిక తెలిపారు.

ఇళ్లను కూల్చడం తగదు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వల్లూరు చెరువు గట్టు పై నాలుగు దశాబ్దాలుగా నివసిస్తున్న బిసి సామాజిక వర్గానికి చెందిన సుమారు 23 కుటుంబాల గృహాలను జేసీబీలతో ఇటీవల కూల్చివేయడాన్ని తగదని బిసి ప్రజా సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. గృహాలు కూల్చివేయడాన్ని బిసి ప్రజా సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శుక్రవారం వల్లూరులో సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వరరావు విలేకరుల సమావేశంలో సంఘటనపై తీవ్ర విమర్శలు చేశారు. పంచాయతీ సిబ్బంది, పోలీస్ భద్రత మద్దతుతో నివాస గహాలను తొలగించిన బాధితులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపించకపోవడం దారణమన్నారు. ఇలాంటి బిసి వ్యతిరేక విధానాలకు పాల్పడితే గ్రామ బీసీ ప్రజలకు , రాష్ట్ర బీసీ నాయకులు అంతా వచ్చి మద్దతు తెలుపుతామన్నారు. చెరువు చుట్టూ ఆక్రమణాలను కూడా తొలగిస్తామని నోటీసులు జారీ చేయడం విచారకరమన్నారు. ఇటీవల మాచర గ్రామంలో చెరువు గట్టు వద్దే ఒసిసామాజిక వర్గానికి చెందిన కళ్యాణ మండపానికి స్థానిక ఎంఎల్ఎ శంకుస్థాపన చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ అక్కడొక న్యాయమా ఇక్కడొక న్యాయమా అని విమర్శించారు. ఈ సమావేశంలో బిసి నాయకులు బి.భాస్కరరావు, బిసి నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - కె.గంగవరం

సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు వైద్య సిబ్బంది అందరూ అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి నక్క వెంకటేశ్వరరావు సూచించారు. పేకేరు ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ వెక్టర్ బోర్న్ వ్యాధులు పట్ల ప్రజలకు తెలియజేయాలని సూచిం చారు. అనంతరం ల్యాబ్ రికార్డ్స్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. జ్వరాల సర్వే వివరాలను డాక్టర్ మరి శ్రీ లక్ష్మిని అడిగి తెలుసుకొన్నారు. అయన వెంట యూనిట్ ఆఫీసర్ సత్యనారాయణ, మూర్తి తదితరులుఉన్నారు.


పి.గన్నవరం లో మేడే వేడుకలలో ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

కొబ్బరి ఒలుపు కార్మికులను ఆదుకుంటాం

ప్రజాశక్తి - పి.గన్నవరం

కొబ్బరి ఒలుపు కార్మికులను ప్రభుత్వపరంగా ఆదుకుని అండగా ఉంటామని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. మేడే సందర్భంగా పి.గన్నవరంలో నిర్వహించిన కొబ్బరి ఒలుపు కార్మికుల ప్రత్యేక కార్యక్రమంలో పి.గన్నవరం ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రమ దినోత్సవం మే డే సందర్భంగా కొబ్బరి తోటల్లో కష్టపడి పనిచేసే కార్మికులతో కలిసి మే డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ గిడ్డి మాట్లాడుతూ శ్రమకు గౌరవం నివ్వాలని, కార్మికుల హక్కులు పరిరక్షించాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించారు. కార్మికుల అభివృద్ధే గ్రామీణాభివృద్ధికి పునాది' అని ఎంఎల్ఎ పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమానికి అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం ద్వారా అందించేందుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కొబ్బరి ఒలుపు కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మికుల శ్రమకు ఎమెల్యే ప్రత్యేకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

ముంగండ లో ఘనంగా మేడే వేడుకల

ముంగండ గ్రామంలో సిపిఐ గ్రామ ప్రధాన కార్యదర్శి విత్తనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కుసుమ చంద్రకళ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి అంబటి భూలక్ష్మి, కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచమంతా ఐక్యంగా జరుపుకునే పండగ మేడే అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెచ్చెట్టి వెర్రియ్య పి. గన్నవరం మండల కార్యదర్శి తుమ్మలపల్లి చంద్రబాబు నేలపూడి రామకష్ణ తవిటికి నాగరాజు కె.ప్రసాద్ భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రిడీమింగ్ కమ్యూనిటీస్ అధినేత డాక్టర్ మనోహర్ జేమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురం మండలం వన్నె చింతలపూడి లో 1 నుంచి 10వ తరగతి వరకు క్రిస్టినా ఉచిత కోచింగ్ సెంటర్ ను పి.జ్యోతి బాయి, బి.కమల, రత్నరాజు దంపతులచే ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రిడీమింగ్ కమ్యూనిటీస్ ఎపి ప్రెసిడెంట్ బి.డేనియల్ కెనడీ, ట్రెజరర్ పి.బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.



బస్సు ప్రారంబిస్తున్న అంబాజీపేట ఎంపిడిఒ జివి.సరోవరరావు

అమరావతికి తరలిన శ్రేణులు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట మండలం నుంచి అమరావతి రాజధాని శంకుస్థాపన సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రధానమంత్రి బహిరంగ సభకు మూడు బస్సులలో 138 మంది తరలివెళ్లారని ఎంపిడిఒ జివి.సరోవరరావు తరలివెళ్లారు. మూడు బస్సులకు ముగ్గురు చొప్పున ఇసుకపూడి, తొండవరం, పసుపల్లి సెక్రటరీలు టిఎస్డి.ప్రసాద్, ఎమ్.లోవబాబు, ఎల్.గణేశ్వరరావులు, మహిళా పోలీసులు ఆర్ఎన్ఎల్.భవాని, టి.శిరీష, కె.శ్రీదుర్గలు, ఎమ్పిహెచ్డబ్ల్యు(ఎమ్)ల పర్యవేక్షణలో మండలం నుండి డ్వాక్రా యానిమేటర్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులకు టిఫిన్, భోజన సదుపాయాలు తాగునీరు సమకూర్చామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ ఎపిఎల్.నరసింహం, సీనియర్ అసిస్టెంట్ వివి.గిరిబాబు, పంచాయతీ కార్యదర్శులు, కెవివి.సత్యనారాయణ, డి.లక్ష్మీపతి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** రాజధాని అమరావతిలో జరిగిన కార్యక్రమానికి మండలంలోని టిడిపి శ్రేణులు తరలివెళ్లారు. మండల కేంద్రం రావులపాలెం నుంచి శుక్రవారం బస్సులు, కార్లలో పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. పార్టీ శ్రేణులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు టిడిపి నాయకులు తగిన ఏర్పాట్లు చేసారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేత

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గోపవరం కు చెందిన ఆకుల రామదాసు అనారోగ్యంతో అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రామదాసు వృద్ధాప్యపు పింఛన్ లబ్ధిదారుడు. రామదాసు ఇంటి వద్ద లేకపోవడం రెండో రోజు పింఛన్ తీసుకోకపోతే వచ్చే నెల వరకు ఆగవలసి వస్తుందని ఆసుపత్రిలో వైద్య చికిత్స అవసరాలకు పింఛన్ సొమ్ము ఉపయోగపడుతుందన్న ఆలోచనతో శుక్రవారం సచివాలయ సిబ్బంది బడుగు సుమ, ఆకేటి మధు పార్వతి లు కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి రామదాసు కు పింఛన్ సొమ్ము అందజేశారు. పింఛన్ అందించిన సుమ, మధు పార్వతీలకు ఈ సందర్భంగా రామదాసు కృతజ్ఞతలు తెలిపాడు. అలాగే ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేసిన సుమ, మధు పార్వతిలను సర్పంచ్ కుంచే బుల్లియ్య, పంచాయతీ కార్యదర్శి డి.బాల బాలాజీ లు అభినందించారు.

లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - మండపేట

లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో పెన్షన్లు మంజూరు చేయాలని మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి, ఎంఎల్సి తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. శుక్రవారం మండపేట వైసిపి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.. వికలాంగులకు రీ-వెరిఫికేషన్ పేరుతో మళ్లీ సర్వే చేయడం వల్ల వారిలో ఆందోళన నెలకొందన్నారు పార్టీలతో సంబంధం లేకుండా నిరుపేదలకు న్యాయంచేయాలని ప్రభుత్వాన్ని తోట డిమాండ్ చేశారు.

ద్రాక్షారామంలో భారీ వర్షం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న వేళ ద్రాక్షారామంలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. అయితే ముమ్మరంగా సాగుతున్న దాళ్వా వరి కోతలు, వ్యవసాయ పనులు వర్షంతో ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మరోవైపు రైతులు ఆరబెట్టుకున్న ధాన్యం కొన్ని చోట్ల తడిసిపోయింది. మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయన్న సమాచారంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సికిల్ సెల్ వ్యాధి నివారణకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

సికిల్ సెల్ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఇన్ఛార్జి డిఎల్పిఒ, ఎంపిడిఒ ఎ.రాజు, పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ డి.సాయి కిషోర్, డాక్టర్ కె.శ్రీకాంత్ అన్నారు. మండలంలోని పెదపల్ల, చొప్పెల్ల పిహెచ్సిల్లో వైద్య సిబ్బందికి సికిల్ సెల్ నివారణకు వైద్యాధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పిహెచ్సిలను సందర్శించిన ఎంపిడిఒ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో ఉన్న దాదాపు 10 లక్షల గిరిజన జనాభాలో కనీసం పది శాతం మందికి ఈ జబ్బు లక్షణాలు ఉండటాన్ని వైద్య పరీక్షలలో తేలిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ ప్రాంతాల్లో అయితే తరచూ మలేరియా బారిన పడ్డారో ఆ ప్రాంతాల్లో ఈ సికిల్ సెల్ అనీమియా అధికంగా కనిపిస్తోందన్నారు. మండల పరిధిలో షెడ్యూల్ ట్రైబు జనాభాలో 40 ఏళ్ల లోపు వారికి సికిల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారన్నారు. దీనికి సంబంధించి ఎఎన్ఎంలు అందరికీ శిక్షణ ఇచ్చారన్నారు. అయితే మండల పరిధిలో షెడ్యూల్ ట్రైబ్ కు చెందిన జనాభా 811 మంది ఉన్నారన్నారు. ఇందులో చొప్పెల్ల పిహెచ్సి పరిధిలో 252 మంది, పెదపళ్ల పిహెచ్సి పరిధిలో 559 మంది జనాభా ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు బి.సూర్యనారాయణ, రాజా అక్కుల, సిహెచ్ఒ ఎంఎస్ఎన్.రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, ఎంపిహెచ్ఎస్లు శివప్రసాద్, ఎఆర్బి.మణి, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ఎంపిడిఒ రాజు

భవన నిర్మాణ అనుమతులకు వెసులుబాటు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

భవన నిర్మాణాలకు స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించి, అనుమతులు పొందే విధంగా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో ప్రజలు ఇళ్ల నిర్మాణం కోసం లైసెన్స్ పొందిన/ లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ / సర్వేయర్స్/ ఇంజినీర్లు ద్వారా ఆమోదం పొంది స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే నిర్మాణాలు చేపట్టవచ్చునన్నారు. ఈ విధానంలో ఆమోదం పొందిన లేఔట్లు, గ్రామ కంఠం, సర్క్యూలేషన్ ప్యాటర్న్ ప్రాంతాల్లో నివాస యోగ్యత కలిగిన ప్రాంతాల్లో పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారుల మార్గ దర్శకాల మేరకు భవన నిర్మాణాలు సులభ రీతిలో చేపట్టుకోవచ్చునని ఆయన తెలిపారు.

వెల్డింగ్ ఓనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం లేతు, ఆర్కు వెల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ 38వ వార్షికోత్సవం సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం అమలాపురం సంఘ భవనములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నుకున్నారు. యూనియన్ నూతన అధ్యక్షునిగా రమణాతి రవి ప్రసాద్, యూనియన్ ముఖ్య సలహదారులుగా దంగేటి బుజ్జి, కార్యదర్శిగా సంగాని రాంబాబు, కార్యవర్గ సభ్యులుగా గెద్దాడ శ్రీనివాసరావు, కండిబోయిన రాము, కట్టా సత్యనారాయణ, వెలిగట్ల సూరిబాబు, గుత్తుల వెంకటేశ్వరరావు, చొల్లంగి నాగేశ్వరరావు, ఎన్నికయ్యారు. కార్యక్రమానికి బివిసి విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.


సత్యనారాయణ,విజయలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న ఎంఎల్ఎసి ఇజ్రాయేల్

సత్యనారాయణ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - అల్లవరం

గోడి గ్రామంలో గోడి గ్రంథాలయ శాఖలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పడమటి సత్యనారాయణ ను ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. గోడి శాఖ గ్రంథాలయంలో గతి 20 సంవత్సరాలుగా విశేష సేవలు అందించి గ్రంథాలయ అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. ఉద్యోగ విరమణ పొందిన పడమటి సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులను దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు సూర్యనారాయణరాజు , గజపతి వర్మ, ఉద్యోగస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

బాల్య వివాహాల వలన కలిగే దుష్పలితాలను ప్రజలకు వివరించి బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ ఇసుకపట్ల జయమణి కోరారు.చల్లపల్లిలో శుక్రవారం సర్పంచ్ జయమణి ఆధ్వర్యంలో శిశు సంక్షేమ శాఖ వివిధ శాఖల సమన్వయంతో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో అంగన్ వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.11 నుంచి 18 ఏళ్ల లోపు బాలికలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.



చల్లపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్ జయమణి

సమస్య పరిష్కారంపై హర్షం

ప్రజాశక్తి - ఆలమూరు

రబీ ధాన్యం సేకరణ అంశంలో మండలానికి చెందిన రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. శుక్రవారం ప్రభుత్వం మండలంలోని రైతుల నుంచి 23వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సివిల్ సప్లై శాఖను నిర్దేశించడంతో రైతులు హర్షం చేస్తున్నారు. రైతుల సమస్యను ఆలమూరు మండల పర్యటనకు విచ్చేసిన ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళ్లారు. అమరావతి వెళ్లిన ఆయన అక్కడ మంత్రి అచ్చెన్నాయుడును కలుసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎంఎల్ఎ బండారు కృషితో ప్రభుత్వ అధికారులు వేగంగా స్పందించారు. సమస్య పరిష్కారానికి ఎంఎల్ఎ సత్యానందరావుకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.